# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

నర్సన్నగూడెం జమీందారు గరుడయ్యానాయుడు కూతురు పెళ్ళంటే మాటలా? పెళ్లికి నెల రోజుల ముందు నుంచీ హడావుడి ప్రారంభమైంది. మామూలప్పుడు పిల్లికి బిచ్చం పెట్టని నాయుడు పెళ్లి మాత్రం ఘనంగా జరిపిస్తున్నాడు.

రెండెకరాల స్థలంలో తాటాకు పందిళ్లు వేయించారు. పందిళ్లకు మామిడి తోరణాలు కట్టారు. పెళ్లి పందిరిలో మొవ్వాకు కొబ్బరాకుల్తో జడలు అల్లించి వేలాడదీశారు.


అతిథులు వచ్చే దారిలో మెత్తటి తివాచీలు పరిచారు. దారికి ఇరువైపులా పూలకుండీలు అమర్చారు. లైటింగ్ వారు ఏర్పాటు చేసిన చిత్ర విచిత్రాలకు కొదవే లేదు. వాటిలో స్వాగతం బొమ్మలు ప్రత్యేక ఆకర్షణ.

పాటకు లయబద్ధంగా కదుల్తూ చేతులెత్తి నమస్కారాలు చేస్తున్నాయి. అక్కడే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన చెరువులో బొమ్మ హంసలు విహరిస్తున్నాయి. ఫౌంటెన్లు రంగురంగుల నీటిని చిమ్ముతూ విన్యాసాలు చేస్తున్నాయి. ఏనుగులు తొండాలతో నీటిని చిమ్ముతున్నాయి. నెమళ్లు పురి విప్పి నాట్యం చేస్తున్నాయి. గాలితో నింపిన రబ్బరు డైనోసార్లు భీతిగొల్పుతున్నాయి. ఎత్తైన వేదికపై ఏర్పాటు చేసిన ముత్యాల పెళ్లి మండపం ముచ్చట గొల్పుతోంది. ఒకటేమిటి? సందడే సందడి! పెళ్లి రోజున ఊరేగింపును చూడ్డానికి జనం బళ్లు కట్టించుకొని మరీ తరలి వస్తున్నారు.

ఆ రోజు పెళ్లి రోజు!

# అమాస

**-గుబ్బల సత్యనారాయణమూర్తి**



## కారణం

''యువరానర్! ఈ ఏక్సిడెంట్‌కి నాకూ ఏ సంబంధమూ లేదు. నేను పడుకున్నా, కనీసం మీరైనా మేల్కొని ఉండండని డ్రైవర్‌గా నిజాయితీగా ప్రయాణీకుల్తో ముందుగానే చెప్పాను. అయినా వాళ్ళు వినకుండా నిద్రపోయారు. ఈ ప్రమాదానికి ప్రయాణీకులే కారణం.'' వాదించాడు ఆ కారు డ్రైవర్.

## కోరిక

''ఏంటే తొందరగా పెళ్లి కావాలని కోరుకున్నావా?''

''లేదు. మా నాన్నగారికి మంచి అల్లుణ్ని ఇవ్వమని కోరుకున్నాను.''

**-ఎం.జగదీశ్వర్** (మెదక్ జిల్లా)

## వడగట్టాలి

''ఏమయ్యా. అక్కులప్పా! పాలేంటి పల్చగా ఉన్నాయి. నీళ్లేమైనా కలిపావా?'' అడిగింది పద్మం.

''అబ్బే! ఒక్క చుక్క కూడా కలపలేదండమ్మా. ఎందుకైనా మంచిది. ఈ మధ్య వర్షాలు పడ్డాయి కదా! పాలొకసారి వడగట్టండి'' అంటూ చక్కా పోయాడు అక్కులప్ప.


**-కె. గురునాథ పిళ్లై** (మదనపల్లె)

## మొక్కు

''ఏమండీ గుడికి వెళ్లారు కదా! ఏమని మొక్కుకున్నారు?'' అడిగింది భార్య.

''నీ పేరున ఉన్న ఎల్.ఐ.సి. డబ్బు తొందరగా రావాలని'' అన్నాడు భర్త.

**-వై.శంకరనారాయణ** (మదనపల్లె)




అమాస ఉదయం అయిదింటికే లేచి తయారయ్యాడు. అతని భార్య రావులమ్మ ఇంకా నిద్రలేవలేదు.

"ఏవే! లెగు! అయ్యబాబోయ్ ఆలీసమయిపోయింది.

చిన్నయ్యగోరు అగ్గిమీద గుగ్గిలం అయిపోతుంటారు. బేగి ఎల్లాలి" భార్యను లేపాడు అమాస.

"ఏంటయ్యా! ఊళ్లో పెళ్లయితే కుక్కలకి అడావిడంట. అలాగుంది నీయవ్వారం. కూసిని గెంజినీళ్లయినా తాగి ఎళ్లు. మళ్లీ ఎప్పుడు తింటావో ఏమో"

"గెంజినీళ్లు తాగే తీరిక లేదుగాని... ఇయ్యాల భోజనాలు కదా!

నాను బిరానీ తిని నీకూ పట్టుకొత్తాను. ఇయ్యాల వంట సేసుకోకు. ఒత్తానే" అంటూ వరుగులాంటి నడకతో వెళ్లిపోయాడు అమాస.

అమాస అసలు పేరేమిటో ఎవరికీ తెలీదు. అమావాస్య రోజున పుట్టాడని అమాసపేరు స్థిరపడిందని కొందరూ, చిన్నతనంలో చాలా అమాయకంగా ఉండేవాడు కాబట్టి ఆ పేరు వచ్చిందని ఇంకొందరూ అంటూ ఉంటారు. పుట్టిన పదేళ్లకే తల్లీతండ్రీ చనిపోతే పెద్ద జమీందారు ఇంట్లో పనివాడుగా కుదిరాడు. అమాసకు పెళ్లి చేశాడు. ఉండడానికి చిన్న గుడిసె వేయించాడు. ఆయన చనిపోతూ కొడుకును పిల్చి "అమాస చాలా అమాయకుడురా. వాడిది స్వచ్ఛమైన మనసు. విశ్వాసం కలవాడు. అతన్ని బాగా చూసుకో" అంటూ అమాస బాధ్యతను గరుడయ్యనాయుడుకు అప్పగించాడు. కానీ గరుడయ్యనాయుడు కోపిష్ఠి. పనివాళ్లను పనివాళ్లుగానే చూడాలి. నెత్తినెక్కించుకోకూడదు అనుకునే ఫ్యూడలిస్టు మెంటాలిటీ కలవాడు. తనలాంటి కొందరు అధికారం చెలాయించడానికీ, కొందరు బానిసలుగా బ్రతకడానికీ సహజంగా జన్మిస్తారనీ అతనంటాడు. అమాసకు ఇద్దరు కొడుకులు. వాళ్లకూ సంసారాలు ఏర్పడ్డాయి. పిల్లలు కలిగారు. వాళ్లు కూలి పనికి వెళ్తారు. ఈ రోజుల్లో కూలివాడి బ్రతుకు మరీ దుర్భరంగా లేదు. కష్టపడి పని చేసే వాడికి కూటికి లోటు లేదు. అమాస మాత్రం ఏభై ఏళ్ల క్రితం ఎలా ఉండేవాడో ఇప్పుడూ అలాగే ఉన్నాడు.

అతని కొడుకులు అప్పుడప్పుడూ అంటూంటారు "ఒరే అయ్యా! జీతం బత్తెం లేని ఆ జమీందారు కొలువు నీకెందుకురయ్యా. ఎంతసేపూ నీ చేత పనిచేయించుకోడం నీకింత పచ్చడిమెతుకులు పడెయ్యడమే గాని ఏనాడైనా నీకు కుంచెడు గింజలు కొల్చాడా? గిద్దెడు నేల పండించుకోమని ఇచ్చాడా? మాలాగా నువ్వూ కూలి పని చేసుకోరాదా? ఒకడికి ఒదిగి ఉండక్కర్లేదు. జీవితం హాయిగా సాగిపోద్ది. నాలుగురాళ్లూ వెనకేసుకోవచ్చు" అని.

"ఊరుకోండిరా! ఇంకెప్పుడూ నా దగ్గర అట్టాంటి మాటలు చెప్పమాకండి. నా తనువు ఆల్ల పాదాల్దగ్గిర ఎల్లిపోవలసిందే. ఏభై ఏళ్ల నుంచీ సేవ సేత్తున్నాను. ఆ ఇంట్లో మడిసిన్నై పోయాను.

చిన్నయ్యగోరిని నా గుండెల మీద ఎత్తుకొని పెంచాను. ఇప్పుడు ఆరి కొలువు ఇడిసి పెడతానా? నాకింకేం గావాలె?" అంటాడు అమాస.

"నీకేమీ అక్కర్లేదు. మరి మాయమ్మ? ముసల్దయిపోయినా ఇంకా కూలి పని సేత్తేనే గాని తిండి లేదు! పోనీ మా ఇంటికి వచ్చి ఉండమంటే ఉండదు"

ఆ మాటలకి అమాస కొంచెం చలించేవాడు.

'నిజమే! నా భార్య నా వల్ల ఏం సుఖపడుతోంది? ముసలితనం పైబడడం వల్ల సరిగా పనిలోకి వెళ్లలేకపోతోంది. ఏనాడూ ఆ పాత చీరే గాని కొత్తచీర కట్టి ఎన్నాళ్లయింది? తలకి నూనె రాసుకొని ఎన్ని రోజులయింది? ఇంకా ఆమె రెక్కలు ముక్కలు చేసుకోవాలా?' అని ఆలోచించాడు.

'అయినా సరే నా బతుకూ, సావూ రెండూ ఆడనే. అంతగా పనిచేయలేకపోతే ఆళ్లే సూత్తారు' అనుకున్నాడు. తిండి సదుపాయం లేక ఏభై ఏళ్లకే డెబ్భై పైబడిన వాడిలా కనిపిస్తున్నాడు గాని వయసులో ఉండగా అమాస చాలా బలంగా ఉండేవాడు. అమాస జమీందారు ఇంటికి చేరేసరికి అతని కోసమే ఎదురుచూస్తున్న చిన్న జమిందారు" అమాసా! ఏంట్రా ఆలీసం? నీళ్ల కావిడి ఎత్తుకో. వంటల దగ్గర, స్నానాల దగ్గర ఫుల్‌గా నీళ్లు నింపెయ్యాల!" పని పురమాయించాడు.

అలా ఎత్తుకున్న నీళ్లకావిడి పది గంటలయ్యేదాకా కిందికి దింపకుండా మోస్తూనే ఉన్నాడు అమాస.

"అమాసా! ఈ బట్టలు ఇస్త్రీ చేయించుకురా!"

"అమాసా! స్నానం చేయాలి. బాత్‌రూంలో నీళ్లు పెట్టు"

"అమాసా! పట్నం నుంచి నా ఫ్రెండ్స్ వస్తున్నారు. బస్సు దగ్గరకు వెళ్లి వాళ్లను తీసుకురా "

"అమాసా! శెట్టికొట్టుకెళ్లి నాకు అర్జెంటుగా జడపిన్నులూ, బొట్ల పేకెట్టూ తేవాలి"

ఇలా ఇంట్లో తలొకరూ తలో పనీ చెప్తుంటే విడిచిన బాణంలా దూసుకుపోతున్నాడు. ఆసులో కండెలా అటూ ఇటూ తిరుగుతూనే ఉన్నాడు.

పదకొండు గంటలయింది. భోజనాలు ప్రారంభమయ్యాయి. ఆకులు తీసే పని అమాసది! జనం బస్సుల మీదా, కార్లలోనూ, మోటారుసైకిళ్లపైనా, సైకిళ్లపైనా, బండ్లపైనా, ట్రాక్టర్లపైనా మహా ప్రవాహంలా తరలి వస్తున్నారు.

షడ్రసోపేతమైన విందుభోజనం! తాపేశ్వరం కాజాలు, బందరు లడ్డూలు, రావులపాలెం పూతరేకులూ, చేయిపట్టనంత బూరి, పెరుగులోకి అమృతపానీ అరటిపండు, వగైరా వగైరాలతో పసందైన విందు! ఆ విందు వాసన అమాస ముక్కుపుటల్ని అదరగొడుతోంది. ఎప్పుడో రాత్రి తిన్న భోజనం. ఉదయం నుంచీ ఏమీ తిన్లేదు. అతనికి ఆకలితో కాళ్లు తేలిపోతున్నాయి. కళ్లెదుట అంతటా లొట్టలు వేస్తూ భోజనాలు చేస్తుంటే గుటకలు మింగుతూ ఆకులు తీస్తూనే ఉన్నాడు అమాస. కెరటం తర్వాత కెరటంలా జనం వస్తూనే ఉన్నారు. పంక్తులు లేస్తూనే ఉన్నాయి. అమాస విస్తర్లు తీస్తూనే ఉన్నాడు. భోజనాలు అవకుండా తాను భోంచేస్తే బాగుండదని అమాస తినలేదు. అతన్నెవరూ భోజనం చెయ్యమని అడగలేదు.

సమయం పన్నెండయింది. ఒంటిగంట. రెండయింది. ఇంకా భోజనాలు పూర్తి కాలేదు. అమాసకు విస్తర్లు తీసే ఓపిక నశించింది. అసలే వార్ధక్యం! ఆ పైన ప్రొద్దుట్నించీ విశ్రాంతి లేని పని. ఆకలితో అతని కాళ్లు తేలిపోతున్నాయి. కళ్లు మూతలు పడుతున్నాయి.

"ఒరే అమాసా! ఎక్కడ చచ్చావురా? ఆకులు తీయాలి రారా!" చిన్నదొర ఆల్సేషియన్ కుక్కలా అరుస్తున్నాడు. కానీ ఆ అరుపులు అమాసకు ఎక్కడో దూరం నుంచి వినిపిస్తున్నట్టున్నాయి. అతను దొడ్డివైపు బాత్‌రూమ్ పక్కన గోడకి జారబడి ఒరిగిపోయాడు. అతని కళ్లు మూతలుపడ్డాయి. ఊపిరి మాత్రం సన్నగా ఆడుతోంది.

మధ్యాహ్నం రెండయినా అమాస ఇంటికి రాకపోయేసరికి రావులమ్మకు దిగులు పట్టుకొంది. 'తనకు బిర్యానీ తెస్తానని వెళ్లాడు. తను కూడా వంట చేసుకోలేదు. ఏమయ్యాడీ మనిషి?' అనుకొంది. చూసీ చూసి పెద్దకొడుకును పిల్చి "ఒరే అయ్యా! మీ అయ్య వన్నం తిన్నాడో లేదో చూసి రారా. పొద్దున్న గెంజి నీళ్లు కూడా తాగకుండా ఎళ్లాడు" అని పంపించింది.

అతను భోజనాల పందిరి దగ్గరకు వచ్చి పందిరంతా కలతిరిగి చూశాడు. ఎక్కడా అమాస జాడ లేదు. చిన్న దొర నడిగాడు

"మా అయ్య ఏడున్నాడు దొరా?" అని.

"ఏమోరా. సరిగ్గా సమయానికి దాటేశాడు. ఆకులు ఎవడు తీస్తాడురా వీడబ్బ?" విసుక్కున్నాడు చిన్న దొర.

అమాస కొడుకు కంగారుగా పందిరంతా కలతిరిగి చూశాడు. ఎక్కడా తిండి జాడ లేదు. చివరగా దొడ్డివైపు వెళ్లి చూస్తే అక్కడ బాత్‌రూమ్ గడకి జారబడి, కళ్లు మూతలు పడి అసలు బ్రతికున్నాడా లేదా అన్నట్టు తోటకూర కాడలా వేళబడి ఉన్నాడు అమాస. దగ్గరగా వెళ్లి ముక్కు దగ్గర వేలు పెట్టి చూశాడు. శ్వాస నెమ్మదిగా ఆడుతోంది. నాడి చాలా బలహీనంగా కొట్టుకుంటోంది. వెంటనే క్షణం ఆలస్యం చేయకుండా ఆమాసను భుజంమీద వేసుకొని ఇంటికి చేర్చాడు. గాజుల మలారాన్ని దింపినట్టు అరుగుమీద దింపాడు.

"ఓరి దేవుడో! నీకేటయిపోనాది దేవుడో! నేను బిరానీ తిని నీకూ పట్టుకొత్తానని ఎళ్లినోడివి ఇలా బిగిసిపోయి వొచ్చినావేంటి దేవుడో! నన్నన్యాయం సేసి ఎలిపోయినావా దేవుడో! దేవుడా! ఎంతసేపూ దొరకొలువు దొరకొలువు అంటుండేవాడివి. ఆఖరికి ఆళ్ల కొలువులోనే ఎల్లమారిపోయావా దేవుడో! దేవుడా!" రావులమ్మ బిగ్గరగా శోకాలు మొదలుపెట్టింది. నలుగురూ మూగారు. ఒక పెద్దాయన అమాసను చూసి "ఇది అన్న శోష! వెంటనే గెంజిలో అన్నం పిసికి పట్టించండి" అన్నాడు. వెంటనే గంజిలో అన్నం పిసికి అమాస గొంతులో పోశారు. కాస్సేపటికి అతను మెల్లగా కళ్లు తెరిచాడు. అమాస బ్రతికాడు. చచ్చి బ్రతికాడు. అతనిలో దొర పట్ల మూఢమైన విశ్వాసం చచ్చింది. అతను బ్రతుకు కోసం బ్రతికాడు. అతని మెదడు ఆలోచించం మొదలుపెట్టింది.

అతనికి తన కొడుకు చెప్పిన దాంట్లో నిజం ఉన్నదనిపించింది. ఇంత గొడ్డు చాకిరీ చేయించుకొని తనెవరూ తిన్నావా? లేదా? అని అడగలేదు. తను బ్రతికాడా చచ్చాడా చూడలేదు. వీళ్లు మనుషులేనా?

తోటి మనిషిని మనిషిగా చూడని మానవత్వం లేని ఇటువంటి మనుషుల కొలువు కన్నా తన వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని పెంచే కూలిపని మిన్న అనుకున్నాడు. స్వేచ్ఛగా ఎవరికీ తలవంచకుండా బ్రతికే బ్రతుకు మంచిదనిపించిందతనికి.

పొద్దు పొడిచింది. అమాస జీవితంలో మళ్లీ చంద్రోదయం అయింది. దొర కొలువుకు స్వస్తి చెప్పి కొడుకుల్తో పాటు అతనూ కూలికి బయలుదేరాడు.

అప్పుడు అమాస జ్ఞానోదయం పొందిన సిద్ధార్థునిలా ఉన్నాడు. జీవితాన్ని కాచి వడపోసిన మహర్షిలా ఉన్నాడు.

★



## అమితానందం

మిస్ యూనివర్స్ కిరీటం అలంకరించినప్పటి ఆనందానికి సమానంగా ఇప్పుడు అనుభూతి చెందుతోంది సుస్మితాసేన్. పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా 'సమయ్'లో నటించిన సుస్మిత ఇమేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. 'సమయ్' కమర్షియల్ సినిమా కాదు. అయితే భారతీయ ప్రేక్షకుల్ని అలరించే ఎలిమెంట్స్ ఇందులో ఎన్నో ఉన్నాయి. కొత్త సుస్మిత ఎలా ఉంటుందో ఇదో ఉదాహరణ. ప్రేక్షకుల అభిరుచులు మారుతున్నాయి. వారిని అలరించేందుకు కొత్త కొత్త పాత్రలు చేయాల్సిన అవసరం ప్రతి ఆర్టిస్ట్‌కీ ఉంటోంది' అంటోంది సుస్మిత. అన్నట్టు సుస్మిత ఈమధ్య తన కెరీర్ గురించి ఈటీసీ టీవీలో సుదీర్ఘంగా మాట్లాడింది. ఆమె మాటల్లో ఎంతో మార్పు వచ్చిందంటున్నారంతా.

